


## నెలనెలా నవ్వుల పండగ

## మల్లాది వెంకటకృష్ణమూర్తి స్పెషల్

తెలిసిన అందమైన ఆడవాళ్ళను చూసిన కొందరు మగాళ్ళు వాళ్ళను పలకరించకుండా ఉండలేరు. వాళ్ళు మళ్ళీ నోరెత్తకుండా జవాబివ్వడం ఎలాగంటే..

మగాడుః మిమ్మల్ని ఎక్కడో చూసినట్లుందే..!?

అమ్మాయిః అవును! అందుకనే అక్కడకు వెళ్ళడం మానేశాను.

మగాడుః ఈ సీట్ ఖాళీగా ఉందా?

అమ్మాయిః అవును.. మీరిక్కడ కూర్చుంటే నే కూర్చున్న ఈ సీటు కూడా ఖాళీ ఔతుంది..

మగాడుః నేను నీ కోసం ఏమైనా చేస్తాను

అమ్మాయిః మంచిది.. ముందు మీ బేంక్ చెక్ లో సంతకాలు చేసి తీసుకురండి..

మగాడుః నేను నీకోసం గంగలో దూకమన్నా దూకుతాను

అమ్మాయిః థాంక్స్..! ఆ పనిచేసి ఇక బయటకు రాకండి..

మగాడుః మిమ్మల్ని ప్రేమిస్తున్నాను

అమ్మాయిః సారీ! నేనే జంతువుల ప్రేమను అంగీకరించను

మగాడుః నీకు నా మనసిచ్చాను..

అమ్మాయిః సారీ బాస్..! నేను గిఫ్ట్ తీసుకోను..

## చౌచౌ... ఏరుకొచ్చిన నవ్వులు

తాయారు మొగుడు యాక్సిడెంటులో చచ్చిపోయాడు. ఆయన చేసిన లైఫ్ ఇన్సూరెన్స్ నలభైవేలు తీసుకువెళ్ళి ఆమెకందించి అసలు విషయం చెప్పారు తాయారుకు ఇన్సూరెన్సు వాళ్ళు.

"అమ్మో, అయ్యో, బతికున్నప్పుడు నయాపైసా ఇవ్వకపోయినా చచ్చి నలభైవేలిస్తున్నాడా దేవుడా" అంటూ ఏడుపులంకించుకుంది తాయారు గుండెలు బాదుకుంటూ.

ఆ రోజు ఆఫీసుకు గంట లేటుగా వెళ్ళాడు ముకుందం.

"ఏంటయ్యా ఆఫీసుకు యిప్పుడా రావడం, ఇప్పుడు టైమెంతైందో తెలుసా?" దబాయించాడు ఆఫీసరు.

"తెలుసు సార్. కానీ నేను సిటీబస్లో వచ్చేటప్పుడు బ్రేకుఫెయిలయ్యి డ్రైవరు బస్సును ఒక స్తంభానికి గుద్దాడు సార్. దాంతో వెనుక సీట్లో కూర్చున్న నేను పై టాపును చీల్చుకుని ఫర్లాంగు పైకిపోయి క్రింద పడ్డాను సార్" అన్నాడు ముకుందం వినయంగా.

"అవునయ్యా! సరే మరి దానికింతసేపు పట్టిందా?" అన్నాడు ఆశ్చర్యంగా ఆఫీసరు.

"డాక్టరుగారూ, నేను చనిపోయాను" అంటూ ఒక వ్యక్తి డాక్టరు దగ్గరకు పరుగెత్తుకుంటూ వచ్చాడు.

డాక్టరు బాగా పరీక్షించి "మీరు చనిపోలేదు. నిక్షేపంగా బ్రతికే ఉన్నారు" అన్నాడు సంతోషంగా.

"హు ఇదీ ఒక బ్రతుకేనా?" అని నిట్టూర్చాడా వ్యక్తి.

"నీ భర్త నిన్ను వదిలేశాడటగా?"

"ఛీ అదేంకాదు, మనశ్శాంతి కోసం సైన్యంలో చేరాడు"

" నేనీ మధ్య పొట్ట ఆపరేషన్ చేయించుకున్నానండీ. కానీ డాక్టరు పొరపాటున స్పాంజి లోపల అలాగే వుంచేశాడు."

"అలాగా! మరి దానివలన బాధగా ఏమైనా వుందా?"

"అదేంలేదు కానీ, ఎక్కువగా దాహం వేస్తోంది"

భర్తని కత్తితో ఘోరంగా పొడిచి హత్య చేసిన కేసు కోర్టులో జరుగుతోంది.

"చూడండి, శాంతమ్మగారూ మీ భర్తను కత్తితోనే ఎందుకు చంపినట్టు?" అనడిగాడు క్రాసు ఎక్జామిను చేసే లాయరు.

"తుపాకీ వుంది కానీ, ఆ శబ్దంతో పిల్లల్ని నిద్రలేపడం నాకిష్టం లేదు" అంది శ్రీమతి శాంతమ్మ సాలోచనగా.

"ఏమండీ నిన్న కొన్న ఫారిన్ నైలాను చీర ఎలా వుందో చెప్పరూ?" గోముగా అడిగింది భార్య సునీత.
"అలాగే, కట్టుకురా మరి" అన్నాడు భర్త గోపాలం భార్య వైపు ఎగాదిగా చూస్తూ.
"అబ్బ కట్టుకునే వున్నానండీ" అంది సునీత సిగ్గు పడుతూ.

"డాక్టరుగారూ నా గుండె మార్చాలంటున్నారు కదా! మరి నా తత్వానికి ఏ గుండె పెడితే బాగుందంటారు?" అనడిగాడు గాభరాగా బలహీనరావు.
"కోడిగుండె" తాపీగా సమాధానమిచ్చాడు డాక్టరు.

"అమ్మా, దేవత అంటే ఎవరు?" అంది ఆరేళ్ళ చిన్ని.
"మాయమగువాళ్ళని దేవతలంటారు, చిన్నీ" అంది వాళ్ళమ్మ.
"అలాగా! మరి నాన్నా నువ్వు బజారెళ్ళినప్పుడు మన పనిమనిషిని పట్టుకుని 'నువ్వు నిజంగా దేవతవి ' అంటున్నాడమ్మా! మరి పనిమనిషి ఎప్పుడూ మాయమవదే" అంది చిన్ని అమాయకంగా.
"ఈ ఇంట్లో నుండి రేపు మాయమవుతుంది చిన్నీ, చూద్దువు గాని" అంది వాళ్ళమ్మ విసురుగా.

సిగరెట్టు తాగుతున్న ఒక పిల్లవాణ్ణి చూసింది యశోదమ్మ.
"చూడు బాబూ సిగరెట్లు తాగకపోతే హాయిగా బడికి వెళ్ళి చదువు కోకూడదూ" అంది ఎంతో బాధగా.
"ఇప్పుడు నాకు మూడేళ్ళే. బడికెళ్ళే వయసింకా రాలేదు" అన్నాడా గడసరి పిల్లడు.

"ఏంటోయ్ ఆచారీ మీ పొలాన్ని పైసా ఖర్చులేకుండా దున్నినావట. ఏం చేశావేం?" అన్నాడు బ్రహ్మచారి.
"ఏముందండీ, ఆ పొలంలో మొన్నొక చిన్న గుంట తవ్వి దాన్లో రెండు శిలా విగ్రహాలు వేసి పురావస్తుశాఖ వారికి కబురెట్టాను. అంతే, వాళ్ళొచ్చి మొత్తం బ్రహ్మాండంగా దున్నిపోయారు" అన్నాడు చాలా సంతోషంగా.

COMMENTS